క్లుప్తంగా

వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి



ప్రభుత్వాస్పత్రిలో చిన్నారికి టీకా వేస్తున్న వైద్యురాలు

సత్తుపల్లిటౌన్: చిన్నారులకు తొమ్మిది రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షించేందుకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని వైద్యులు అవినాష్ అన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సోమవారం చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు హెపటైటీస్‌బీతో పాటు పలు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మంజుల, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

చింతకాని: మండలంలోని నాగిలిగొండ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా పదిమెల వెంకటనర్సయ్య, వైస్ చైర్మన్ గద్దం రామారావు, సభ్యులు వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మద్దిని రాము, పదిలోజు రామకృష్ణ, సత్తెనపల్లి గోపి, కొనకంచి నర్సయ్య, పంది చిన కృష్ణయ్య, షేక్ షకీర్, చాట్ల సురేష్, ఇమ్మడి సత్యనారాయణ ఎన్నికయ్యారు.

ట్రాన్స్‌ఫార్మర్ తొలగించారంటూ ఫిర్యాదు

కొణిజర్ల: వ్యవసాయ భూమిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సంబంధిత రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ట్రాన్స్‌కో అధికారులు తొలగించి కింద పడేశారని కొణిజర్ల మండలం బస్వాపురం గ్రామానికి చెందిన రైతు చంద్రయ్య సోమవారం ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్‌కు ఫిర్యాదు చేశారు. సుమారు ఐదేళ్ల క్రితం గ్రామం సమీపంలోని వ్యవసాయ భూములలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే ఇటీవల కొంత మంది రైతులు సదరు ట్రాన్స్‌ఫార్మర్ తమ భూమిలో ఉందని అడ్డుకోగా స్థలం మార్చడానికి మీ సేవా ద్వారా దరకాస్తు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ మొదలైనందున రైతులు నీళ్లు పెట్టుకునేందుకు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల నరేష్, తిరుపతిరావు, మొగిలి శ్రీకాంత్, కృష్ణ వ్యక్తులపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాతకక్షలను దృష్టిలో ఉంచుకుని అదే గ్రామానికి చెందిన మొగిలి అశోక్, అఖిలాష్ లను ఆ నలుగురు దాడి చేసి గాయపర్చగా.. అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి



పెరుమాళ్ల శ్రీను (ఫైల్)

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయుడు పెరుమాళ్ల శ్రీను(51) సోమవారం మృతి చెందాడు. ఆయన ఇంట్లో ఉన్న సమయాన గుండెపోటు రావడంతో కుటుంబీకులు ఖమ్మం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. కాగా, శ్రీను భార్య విజయ సైతం ఎర్రుపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుండగా వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా, శ్రీను మృతి చెందారన్న సమాచారంతో ఉపాధ్యాయులు, సంఘాలు, పార్టీల నాయకులు నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

చోరీకి గురవుతున్న ట్రాన్స్‌ఫార్మర్లు

ఏన్కూరు: మండలంలో తరుచుగా ట్రాన్స్‌పార్మర్‌లు చోరీకి గురవుతున్నాయని ఏఈ ఉమకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు పోలాలల్లో గుర్తు తెలియన వ్యక్తులు సంచారించినట్లయితే వారిని ఫొటోలు తీసి తమకు అందజేయాలని కోరారు.

శివాలయంలో అన్నదానం

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని వెంగళరావునగర్‌లో గల శ్రీభ్రమరాంబిక సమేత శ్రీమల్లికార్జునస్వామి శివాలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బి.అప్పారావు, మోహన వెంకటలక్ష్మి దంపతుల కుమారుడు దినేషన్ శివకార్తీక్, సత్యనారాయణ, భ్రమరాంబ దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త రాముడుగు గురు బ్రహ్మాచారి, పద్మ, వారాహిదీక్ష మాలధారణ భక్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

మండలాల్లోని పలు గ్రామాల్లో దివంగత మహానేత వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లి: వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

చాలా బాధపడ్డాను..

సత్తుపల్లి: నా జీవితంలో ఎవరు చనిపోయినా అంతగా బాధపడలేదు.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించిన సమయంలో మూడురోజులు కన్నీటి పర్యంతమయ్యాను. భోజనం కూడా తినకుండా మొదటిసారి అంతగా బాధపడ్డాను అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, టెలికాం కార్యాలయం వద్ద ఆయన విగ్రహా నికి పూలమాలు వేసి నివాళులర్పించారు.



సత్తుపల్లిటౌన్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ అభిమానులు



వైరా: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, తదితరులు



కొణిజర్ల: పెద్దగోపతిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అభిమానులు



వైరారూరల్: దాచాపురంలో..



మధిరలో నివాళి అర్పిస్తున్న అభిమానులు



పెనుబల్లిలో..



ఎర్రుపాలెం: పెద్దగోపవరంలో..



వేంసూరు: మర్లపాడులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ అభిమానులు



చింతకాని: పందిళ్లపల్లి గ్రామంలో..



ఏన్కూరులో..



కల్లూరురూరల్‌లో..



కారేపల్లిలో..



కల్లూరులో ..



తల్లాడ: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి



చింతకాని: కలెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న రాఘవాపురం గ్రామస్తులు

చింతకాని/కారేపల్లి: మండలంలోని రాఘవాపురం గ్రామపంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్‌కు వినతిపత్రం అందజేశాక మాజీసర్పంచ్ కొండపర్తి గోవిందరావు మాట్లాడారు. గ్రామంలో వీధిలైట్లు, పారిశుద్ధ్య నిర్వహణ అస్తవస్త్యంగా మారినందున సరిపడా నిధులు కేటాయించాలని, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు అదనంగా మంజూరు చేయించాలని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ అత్యవసర పనులకు నిధులు కేటాయించాలని డీపీఓను ఆదేశించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. అదే విధంగా సింగరేణి మండల కేంద్రం (కారేపల్లి)లో ఉన్న 8 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆస్పత్రిగా చేయాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. పీహెచ్‌సీ 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లి శ్రీనివాసరావు, దొబ్బల వెంగళరావు, అబ్బూరి మహేష్, వడ్డే కిషోర్, అమరయ్య, సుదర్శన్, జమలయ్య, వేణు, పాలకుర్తి నాగేశ్వరరావు, కార్తీక్, కారేపల్లిలో.. ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బన్సిలాల్, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర శోభన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వరద సమస్యలపై తహసీల్దార్‌కు వినతి

చింతకాని: పంట పొలాలకు నష్టం చేస్తున్న మున్నేరు వరద సమస్యను పరిష్కరించాలని మండలంలోని చిన్నమండవ, సీతంపేట గ్రామాల రైతులు కోరారు. సోమవారం తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం పోలంపల్లి గ్రామం వద్ద సుమారు 20 ఏళ్ల క్రితం మున్నేరుపై నిర్మించిన డ్యాం వద్ద వృథా నీటి నిల్వలతో వర్షాకాలంలో వచ్చే వరదలతో సుమారు 100 ఎకరాల్లోని పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో రైతులు సతీష్, బ్రహ్మం, పుల్లయ్య, లింగయ్య, సూర్యనారాయణ, బజారు. సీతయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ మహాసభను జయప్రదం చేయండి

ఏన్కూరు: ఈ నెల 10న నిర్వహించే ఐఎఫ్‌టీయూ తల్లాడ, ఏరియా ఐదో మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు ఎస్కే లాల్‌మియా కోరారు. సోమవారం మండల కేంద్రంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలపై గత మూడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే మక్కా, కమలమ్మ, నిర్మల పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సత్తుపల్లిరూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సోమవారం ధర్నా నిర్వహించి.. వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి తెలగారపు రామారావు, మధ్యాహ్న భోజన వర్కర్ల యూనియన్ నాయకురాలు కుంటా వెంకటమ్మ, మహాదేవ లక్ష్మి, రహీమున్నీసా, వెంకటలక్ష్మి, అనసూర్య, సావిత్రి, శివకుమారి, సీతమ్మ, వెంకటమ్మ, కృష్ణమ్మ, కృష్ణవేని, కనకదుర్గ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

కొణిజర్ల: మండలంలోని పెద్దగోపతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతిపై, సాధారణ బదిలీలో వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. పాఠశాలలో పని చేసిన జీడీఎస్ రమణ, పదోన్నతులు పొందిన షేక్ రంజాన్, కాట్రగడ్డ శ్రీధర్‌బాబు, జుజ్జూరి రవికుమార్‌లను హెచ్ఎం మార్క్ శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారావు, శ్రీనివాస్, ఇస్మాయిల్, గురవయ్య, అంజనాదేవి, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, శైలజ, రాంబాబు, మైబు పాల్గొన్నారు.

ఎస్సై కుటుంబాన్ని ఆదుకోవాలి

సత్తుపల్లిరూరల్: వేధింపుల ఆత్మహత్యకు పాలపడిన అశ్వారావుపేట ఎస్సై కుటుంబాన్ని ఆదుకోవాలని సోమవారం రాత్రి సత్తుపల్లి అంబేడ్కర్ విగ్రహం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అశ్వారావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ మృతికి కారకులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లిఖార్జున్‌రావు, వెంకటేశ్వర్లు, చిరంజీవి, అజయ్, అబ్రహం, సుశీల్, వెంకటేశ్వరరావు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

వైరా: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో గల భవిత కేంద్రంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం మల్లీశ్వరి, అఫ్జల్, నాగబత్తిని స్వప్న, ప్రత్యేక ఉపాధ్యాయులు అజిత, రవి, తదితరులు పాల్గొన్నారు.

జేవీఆర్ విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిటౌన్: కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫైనలీయర్ 6వ సెమిస్టర్ ఫలితాల్లో సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ్‌కుమార్ తెలిపారు. 60.60 శాతం ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ డెయిరీ సైన్స్‌లో ఎం.మురారీ, బీఏలో పి.శివ హర్షిత, బీఎస్సీ బీజెడ్సీలో సీహెచ్ యామిని, బీఎస్సీలో ఆర్.చరిత, బీకాం కంప్యూటర్స్ అప్లికేషన్స్‌లో పి.జ్యోతి ప్రసన్నలు అధిక జీపీఏ ఉత్తీర్ణత సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

సత్తుపల్లిరూరల్: వేంసూరు మండలం రాయుడుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మంగళవారం విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించబడుతుందని టీజీ ఎస్‌పీడీసీఎల్ సత్తుపల్లి డీఈఈ ఎల్.రాములు సోమవారం తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చటం, వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చటం, నూతన సర్వీస్‌లు మంజూరు తదితర అంశాలకు సంబంధించి వినియోగదారులు రాతపూర్వకంగా ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదులను ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు స్వీకరించటం జరుగుతందన్నారు.

నేడు ద్వారకా సాయిమందిర వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో గల శ్రీద్వారకా సాయి మందిర వార్షికోత్సవం మంగళవారం నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సొంత ఖర్చులతో కాలువ పూడికతీత పనులు



కొండ్రుపాడు వద్ద కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

పెనుబల్లి: లంకాసాగర్ మీడియం ఇరిగేషన్ పరిధిలోని పంట కాలువలకు మరమ్మతులు చేయాలని రైతులు ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్‌లను కోరారు. స్పందించిన వారు గత శుక్రవారం దయానంద్ లంకాసాగర్ ప్రాజెక్ట్ కాలువలను పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులను కాలువలను శుభ్రం చేయాలని కోరారు. అయితే అధికారులు ప్రస్తుతం నిధులు లేవని.. అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపి మంజూరీకి సమయం పడుతుందని తెలిపారు. రైతులు ఈ ఖరీఫ్‌లో మరో వారంలోగా పంటలకు నీరు అవసరమని కోరగా.. ఎమ్మెల్యే స్పందించి తమ సొంత ఖర్చులతో 5కిలో మీటర్ల మేర ఉన్న కాలువ మరమ్మతు పనులు చేపట్టారు. సోమవారానికి 3కిలో మీటర్ల వరకు పూడికతీత పనులు పూర్తి చేయగా.. ఎమ్మెల్యే పరిశీలించి త్వరగా పనులు పూర్తిచేయాలని తెలిపారు. దీంతో రైతులు ఎమ్మెల్యే, దయానంద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆయకట్టు రైతులు, స్థానిక నాయకులు రాజబోయిన కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, శ్రీనివాసరెడ్డి, రామారావు, మాధవరెడ్డి, నవజీవన్, దామోదర్, మాధవరావు, కిరణ్, రాజేష్ పాల్గొన్నారు.

పీసీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. ఇళ్ల నిర్మాణం అభినందనీయం

పెనుబల్లి మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్లలో పాటిబండ్ల చంద్రశేఖర్‌రావు (పీసీ రావు) ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఇళ్ల నిర్మాణం చేపట్టడం హర్షనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ అన్నారు. దివంగత పీసీరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు ట్రస్ట్ సహకారంతో పాత కుప్పెనకుంట్లలో 20 ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా.. సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ.. నెల రోజుల్లోనే ఇంటి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకుడు జనార్ధన్‌రావు, ఎంపీడీఓ అన్నపూర్ణ, తహసీల్దార్ ప్రతాప్, నవీజన్, దామోదర్, కమలాకర్‌రావు, రాజేష్, విశ్వనాథ్, వెంకటేశ్వరరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం..

తల్లాడ: తల్లాడలో కాంగ్రెస్ నాయకుడు రాయల రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. వైద్యులతో బీపీ చెకప్ చేయించుకుని, కంటి పరీక్ష చేయించుకున్నారు. నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉచిత వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త చట్టాలను రద్దు చేయాలి

మధిర/సత్తుపల్లిటౌన్: ఇటీవల అమల్లోకి తీసుకొచ్చిన కొత్త చట్టాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ మధిర, సత్తుపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధిర, సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, తేళ్లూరి ఆడమ్స్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో చర్చకు అవకాశం ఇవ్వకుండా చట్టాలను ఆమోదించినందున, ప్రజాస్వామ్యవాదులంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు సుంకర లక్ష్మణరావు, సిహెచ్ కృష్ణప్రసాద్, ఎస్‌కె బుజ్జీసాహెబ్, న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, నంబూరు జనార్ధన్‌రావు, గోపాల్, కోట జ్ఞానేశ్, నెల్లూరు రవికుమార్, సతీష్, భైరవబొట్ల శ్రీనివాసరావు, వెంకట్రావు, రమేష్, గంధం శ్రీనివాసరావు, రమేష్, పిన్నం జానికి రామారావు, విజయ్‌కుమార్, నాగేశ్వరరావు, అజయ్‌కుమార్, రామకృష్ణ, వెంకటకృష్ణ, నరేంద్ర, ప్రసాద్‌రెడ్డి, కేశవరెడ్డి, దీన్‌దయాల్‌రెడ్డి, శిరీష, శాంతి, అరుణ, జీనతున్నీసా పాల్గొన్నారు.



మధిరలో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



సత్తుపల్లిలో..

రైతులకు న్యాయం చేయాలి

బోనకల్: మండలంలోని నారాయణపురం, రావినూతల రెవెన్యూ గ్రామాల పరిధిలో పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులకు న్యాయం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ పంతులు అన్నారు. సోమవారం తహసీల్‌ను ఆర్డీఓ గణేష్ సందర్శించగా.. ఆయనను రైతులు కలిసి తమ బాధను మొరపెట్టుకున్నారు. ఎలాంటి ఆధారాలు లేని కొందరు రైతులు.. వారి పేరిట ధరణిలో పేరు నమోదు కావడంతో అసలైన పట్టాదారులకు అన్యాయం జరుగుతుందన్నారు. సమస్యపై స్పందించిన ఆర్డీఓ రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతు సంఘం నాయకులు చేబ్రోలు నరసింహారావు, సీఐటీయూ నాయకులు నరేష్ తదతరులు ఉన్నారు.

లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన అధ్యక్షులను సన్మానిస్తున్న దృశ్యం

తల్లాడ: మండలంలో తల్లాడ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక దారా శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా బెల్లంకొండ ఆంజేయులు ఎన్నిక కాగా.. కార్యదర్శిగా కటికి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా శీలం వెంకటరెడ్డిలు ఎన్నికయ్యారు. వీరిచే పీడీజీ మల్లిపుల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ అమృతవల్లి కోటేశ్వరరావు ప్రమాన స్వీకారం చేయించారు. తర్వాత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, జాయింట్ సెక్రటరి, కోఆర్డినేటర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండలరావు, చీఫ్‌గెస్ట్ పోరెడ్డి గోపాలరెడ్డి, మాస్టర్ సెర్మని పెనుగొండ ఉపేందర్, బుచ్చి రామారావు, సీనియర్ సభ్యులు డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరి లక్ష్మారెడ్డి, నరసింహారావు, వెంకటేశ్వర్లు, రాజశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల నిరసన ప్రదర్శన

మధిర: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సోమవారం మధిర పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి తహసీల్ వరకు ర్యాలీగా తరలివచ్చి నాయబ్ తహసీల్దార్ డేవిడ్ కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తిప్పారపు లక్ష్మణ్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ రాకేష్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని తెలిపారు. కార్యక్రమంలో రాకేష్, ప్రవీణ్, అన్వేష్, రోహిత్ శర్మ, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



వైరాలో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు



ఎర్రుపాలెంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

వైరా/ఏన్కూరు/కారేపల్లి/కల్లూరు/ఎర్రుపాలెం: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు రూ.2 లక్షలు రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ వైరా బీజేపీ నాయకులు స్థానిక తహసీల్ ఎదుట ఆందోళన నిర్వహించి తహసీల్దార్ కేవీ శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఏన్కూరులో బీజేపీ మండల అధ్యక్షుడు రమేష్ తహసీల్దార్‌కు వినతి అందించారు. అదే విధంగా కారేపల్లి మండలంలో తహసీల్ ఎదుట ధర్నా చేసి.. బీజేపీ జిల్లా నాయకుడు తురక నారాయణ తహసీల్దార్ సంపత్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. కల్లూరులో.. బీజేపీ మండల అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ తహసీల్‌లో డీటీకి వినతి అందించారు. ఎర్రుపాలెంలోని బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు నూతక్కి నర్సింహారావు తహసీల్దార్ ఎం.ఉషాశారదకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్ మొదలై నెల రోజులు దాటినప్పటికీ నేటికి రైతు భరోసా వర్తింప చేయకపోవడం సరికాదన్నారు. కమిటీల పేరుతో కాలయాపన లేకుండా రైతులను తక్షణమే ఆదుకోవాలన్నారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భద్రయ్య, గోపాలకృష్ణ, శ్రీనివాస్, వెంకటకృష్ణ, కోటిరెడ్డి, పుల్లయ్య, రాంబాబు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరావు, అచ్చారావు, రామకష్ణ రవి, కష్టారెడ్డి, శ్రీకాంత్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కృష్ణమోహన్, మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు నరసింహారావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనీల్ కుమార్, యశోదరావు, వెంకటరామిరెడ్డి, భూక్యా సుజాత, మేకల మల్లేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు ధనసరి శ్రీనివాసరావు, అశోక్, శ్రీకాంత్ యాదవ్, మాన్‌సింగ్, విగ్నేష్, కోటేశ్వరరావు, మోరబోయిన కృష్ణ, చెరుకూరి నర్సింహరావు,బాణోతు కిషన్, ఏర్పుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.